# Prime Minister Shri Narendra Modi visits Mangrove forests on the sidelines of G-20 Summit in Bali

November 16, 2022

## బాలి లో జి-20 శిఖర సమ్మేళనం జరుగుతూ ఉన్న సందర్భం లో మడ అడవుల ను సందర్శించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

నవంబర్ 16, 2022

బాలి లో ఈ రోజు న జి-20 శిఖర సమ్మేళనం జరుగుతున్న క్రమం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జి-20 సభ్యత్వ దేశాల కు చెందిన ఇతర నేతల తో కలసి ‘తమన్ హుటన్ రాయా నగురాహ్ రాయ్’ మడ అడవుల ను సందర్శించి, అక్కడ మొక్కల ను నాటారు.

మడ అడవులు ప్రపంచ సంరక్షణ ప్రయాసల లో ఒక ముఖ్యమైన పాత్ర ను పోషిస్తూ వస్తున్నాయి. జి-20 కూటమి కి ఇండోనేశియా అధ్యక్షత వహిస్తున్న కాలం లో, ఇండోనేశియా మరియు యుఎఇ ల సంయుక్త కార్యక్రమం అయినటువంటి మేన్ గ్రోవ్ అలాయన్స్ ఫార్ క్లైమేట్ (ఎమ్ఎసి) లో భారతదేశం చేరిపోయింది.

భారతదేశం లో 50 కి పైగా మడ అడవుల లో పెరిగే మొక్కల రకాల ను 5000 చదరపు కిలో మీటర్ లకు పైగా విస్తరించిన ప్రాంతాల లో చూడవచ్చును. మడ అడవుల ను సంరక్షించడం మరియు వాటిని పునరుద్ధరించడం పై భారతదేశం శ్రద్ధ ను తీసుకొంటున్నది. ఈ కోవ కు చెందిన అడవులు జీవ వైవిధ్యం తాలూకు సమృద్ధ స్థలాలు గా ఉండటం తో పాటు ప్రభావ శీల కార్బన్ సింకు ల వలె కూడా పనిచేస్తున్నాయి.

**బాలి**

**నవంబర్ 16, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.